క్లుప్తంగా

థ్యాంక్యూ సీఎం సార్!
• విశ్రాంత ఉద్యోగుల కృతజ్ఞతలు

పుంగనూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విశ్రాంత ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం విశ్రాంత ఉద్యోగుల సమావేశం అధ్యక్షుడు చెంగారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. అసోసియేషన్ కార్యదర్శి భరత్ భూషణ్ మాట్లాడుతూ, విశ్రాంత ఉద్యోగులకు సీఎం కరువు భృతి విడుదల చేయడం ఆనందంగా ఉందన్నారు. అలాగే విశ్రాంత ఉద్యోగుల సమస్యలను సీఎం పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు కేశవరెడ్డి, సుబ్రమణ్యం, గంగులమ్మ, ధనలక్ష్మి, వరదరాజులు, సిద్ధలింగం, ద్వారకమ్మ, సాగర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొత్తగా 62 పెన్షన్లు మంజూరు


సమీక్షిస్తున్న సర్పంచ్ ఇబ్రహీంఖాన్

రొంపిచెర్ల: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు పార్టీలకతీతంగా అందేలా చూడాలని సర్పంచ్ ఇబ్రహీంఖాన్ అన్నారు. సోమవారం ఆయన గ్రామ సచివాలయంలో సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లతో సమీక్షించారు. కొత్తగా గ్రామ పంచాయతీలో 62 పెన్షన్లు మంజూరు అయ్యాయన్నారు. త్వరలోనే డంపింగ్ యార్డు సమీపంలో పేదలకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తామన్నారు. సమావేశంలో ఎంపీటీసీలు సిరాజున్నీసా, రహీమాబీ, కార్యదర్శులు నాగరాజ, రవిచంద్రబాబు, వీఆర్వో శ్రీనివాసులు, వెంకటరమణ, వార్డు సభ్యులు చిన్న నాగరాజ, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపంజాణి: మండలంలో ఖాళీగా ఉన్న ఏడు వలంటీర్ పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీఓ భాస్కర్ కోరారు. బొమ్మరాజుపల్లె : 1, వీరప్పల్లె : 2, బట్టందొడ్డి : 2, పెద్దపంజాణి: 1, అప్పినపల్లె : 1 పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. స్థానికులు ఉండి 18 నుంచి 35 ఏళ్ల లోపు వయసు కలిగి, పది పాసైన వారు అర్హులన్నారు. ఆన్‌లైన్‌లో 6వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

పక్కాగా భూముల రీసర్వే


భూముల రీసర్వేను ప్రారంభిస్తున్న అధికారులు, నాయకులు

పెద్దపంజాణి: మండలంలో భూముల రీసర్వే కార్యక్రమాన్ని పక్కాగా చేయనున్నట్టు తహసీల్దార్ లోకేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం చలమాకుల గ్రామంలో రీసర్వే కార్యక్రమాన్ని ఆయన భూమిపూజ చేసి ప్రారంభించి మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా రైతుల మధ్య నెలకొన్న భూసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కొత్తగా రీసర్వేతో భూహక్కు కల్పిస్తున్నట్టు తెలిపారు. వీఆర్వోలు, సర్వేయర్లు మరింత బాధ్యతగా పని చేసి, రైతుల సమక్షంలో సర్వే, హద్దురాళ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రెవెన్యూ సిబ్బందికి రైతులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు లతీఫ్, నస్పల రెడ్డి, క్రిష్ణప్ప, అత్వుల్లా, జహంగీర్, వీఆర్వో వెంకటేష్, సర్వేయర్ ఆంజనేయులు, పీఎస్ శేఖర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దారి సమస్యపై ఫిర్యాదు


తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న తాతిరెడ్డిపల్లె గ్రామస్తులు

బైరెడ్డిపల్లె: తరతరాలుగా తమ గ్రామానికి ఉన్న రహదారిని ఆక్రమించుకుంటున్నారని మండలంలోని తాతిరెడ్డిపల్లె గ్రామస్తులు సోమవారం తహసీల్దార్ కుమారస్వామికి ఫిర్యాదు చేశారు. వారు మాట్లాడుతూ, గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తమ సొంత భూమిలో రహదారి ఉందని, సొంత భూమిలో దానిని వదిలిపెట్టేది లేదని జేసీబీతో కాలువ తవ్వి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆతడి చర్యల మూలాన తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ఆతడిపై చర్యలు తీసుకుని రహదారి సౌకర్యం పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. రెండు రోజుల్లో సర్వే చేయించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తహసీల్దార్ కుమారస్వామి హామీ ఇచ్చారు.

ఉదయనిధి స్టాలిన్ దిష్టిబొమ్మ దహనం

పలమనేరు: పట్టణానికి చెందిన హిందూ సంఘాలు స్థానిక మెయిన్ రోడ్డులో తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ దిష్టిబొమ్మను సోమవారం దహనం చేశారు. హిందూ మతం, సనాతన ధర్మంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఆయనకు హిందువులు బుద్ధి చెబుతారని వారు హెచ్చరించారు. ఇప్పటికైనా ఆయన హిందువులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆయనపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో సిద్దయ్య, తాతయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

మంచి చేశాం..ఆదరించండి

• 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్సీ భరత్


నిత్యావసర సరుకులను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ భరత్

కుప్పం: రాష్ట్ర ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్సీ భరత్ అన్నారు.సోమవారం కుప్పం మున్సిపాలిటీలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించారు. 18, 20వ వార్డుల్లో ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ఆయా కుటుంబాలు పొందిన సంక్షేమ పథకాల లబ్ధిని బుక్‌లెట్లతో వివరించారు. నవరత్న పథకాలతో తమ ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతి కుటుంబానికీ మంచి చేసిందని, దీనిని దృష్టిలో ఉంచుకుని లబ్ధిదారులు తమ పార్టీని ఆదరించాలని కోరారు. కుప్పం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి 66 కోట్ల రూపాయలు విడుదల చేశారని, దీంతో పలు పనులు కొనసాగుతున్నాయన్నారు.

ఎమ్మెల్సీ దృష్టికి సమస్యలు

18, 20వ వార్డుల్లో తాగునీరు, మురుగు నీటి కాలువ సమస్యలను ప్రజలు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువచ్చారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆయన ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి రాగానే పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

నిత్యావసర సరుకుల పంపిణీ తనిఖీ

18వ వార్డు పంపిణీ చేస్తున్న రేషన్ సరుకులను సివిల్ సప్లయ్ డైరెక్టర్ శ్రీనివాసమూర్తితో కలసి ఎమ్మెల్సీ తనిఖీ చేశారు. బియ్యం నాణ్యత ఎలా ఉంది? కందిపప్పు, చక్కెర, రాగులను ఏ ధరకు ఇస్తున్నారో పరిశీలించారు. చక్కెర అర కేజీ రూ.17, కందిపప్పు కేజీ రూ.67, బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నట్టు వారు చెప్పారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, ఏఎంసీ చైర్మన్ విద్యాసాగర్, మండల కన్వీనర్ మురుగేష్, స్థానిక కౌన్సిలర్లు దేవకి, స్థానిక నాయకులు నందకుమార్, పెద్దన్న, ఎంపీపీలు అశ్విని, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిక


వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలతో ఎమ్మెల్సీ భరత్

రామకుప్పం మండలం సింగసముద్రం గ్రామానికి చెందిన టీడీపీ క్రియాశీలక కార్యకర్తలు విజయ్ కుమార్, దండ్రకుమార్ సహా పలువురు సోమవారం వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆయన ఆహ్వానించారు. దశాబ్ద కాలంగా టీడీపీలో వీరు క్రియాశీలకంగా పనిచేశారు. పార్టీలు, కులమతాలకు అతీతంగా సీఎం అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తాము పార్టీలో చేరినట్టు చెప్పారు.

జగనన్న ప్రభుత్వం మంచి చేస్తోంది


తోపుడు బండిపై కూరగాయలు విక్రయిస్తున్న మహిళతో ముచ్చటిస్తున్న ఎమ్మెల్సీ భరత్

''జగనన్న పరిపాలనలోనే ప్రజలకుఅంతా మంచి చేస్తోందా. మేము కూడా మేలు పొందినాం..మేం ఎప్పుడూ రుణపడి ఉంటాం..ఆయన చల్లగా ఉండాలి'' అని తోపుడు బండిపై కూరగాయలు విక్రయిస్తున్న మహిళ ఎమ్మెల్సీకి ఇచ్చిన సమాధానం. ఇంటింటికీ వెళ్తున్న ఆయనకు దారిలో ఓ కూరగాయల మహిళ ఎదురైంది. ఆమెను అని ఎమ్మెల్సీ ముచ్చటించారు. జగనన్న ప్రభుత్వం ఎలా ఉందమ్మా? అని ఆయన ప్రశ్నిస్తే.. ఆమె నుంచి వచ్చిన ప్రతిస్పందన ఇది. దీంతో అందరూ చిరునవ్వుతూ ముందుకుసాగారు.

చేతల ప్రభుత్వమిది


లబ్ధిదారునికి బుక్‌లెట్ ఇస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

• అభివృద్ధి చూసి ఆదరించండి
• ఎమ్మెల్యే వెంకటేగౌడ, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు


కల్లాడులో భవనాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

పలమనేరు: ఉన్నది లేనట్టు.. లేనిది ఉన్నట్టు.. తప్పుడు మాటలు చెప్పే పాలన తమది కాదని, చెప్పింది చేతల్లో చేసి చూపుతు ప్రభుత్వం అంటే ఇలా ఉండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు నమ్మకం, భరోసా కల్పించారని, ఆయన స్ఫూర్తితోనే తాము సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్టు పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని కొలమాసనపల్లె పంచాయతీలోని కల్లాడు, ఎగువకల్లాడు, నడిమి కల్లాడు, దిగువ కల్లాడు, మారుమూరు, మాదిగబండ, కలికిండ, ఎర్రగొండేపల్లె, పాలమాకులపల్లె, దిగువూరుమూరు, చెన్నుపల్లె గ్రామాల్లో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. 442 గృహాలను సందర్శించారు. ఆయా కుటుంబాలు పొందిన పథకాల లబ్ధిని బుక్‌లెట్‌తో వివరించారు. వారు మాట్లాడుతూ, జగనన్న పాలనలో పార్టీలకతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. టీడీపీ పాలనలో ప్రజలకు ఏమి ఒరిగింది..? జన్మభూమి కమిటీలు దోపిడీకి పర్యాయంగా ఎలా నిలిచాయో అందరికీ తెలుసన్నారు. తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు మరోసారి ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. అమలు సాధ్యం కాని హామీలతో ప్రజలను ఏమార్చే చంద్రబాబును జనం గత ఎన్నికల్లోనే పక్కన పెట్టారని, ఈసారి కూడా ఆయనకు బుద్ధి చెప్పాలని కోరారు.

రూ.కోటితో నిర్మించిన భవనాలు ప్రారంభం

కల్లాడు వద్ద రూ. కోటితో నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, జగనన్న పాల వెల్లువ డెయిరీ, డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య కేంద్రాలను ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్ ప్రారంభించారు. కొలమాసనపల్లె పంచాయతీ నాయకులు వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్ రెడ్డి, మండల కన్వీనర్ బాలాజీ నాయుడు, జెడ్పీటీసీ మల్లిక, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు విశ్వనాథరెడ్డి, సచివాలయాల అధ్యక్షులు తిరుమల, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి, వైస్ ఎంపీపీ గజేంద్రన్, సర్పంచ్ గోవిందప్ప, ఎంపీటీసీ మేనక, వైస్ సర్పంచ్ నరసింహారెడ్డి, నాయకులు అమరనాథ రెడ్డి, మనోజ్ రెడ్డి, నాగభూషణం రెడ్డి, ఓబుల్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మునిరత్నం, జగన్నాథం, సుబ్రమణ్యం, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు కూడా..

మంగళవారం సైతం ఇదే పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహిస్తారు.

• నివాళి

గంగవరం: మండలంలోని జీడిమాకులపల్లెలో పంచాయతీ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ రెడ్డెప్ప మాతృమూర్తి పార్వతమ్మ(69) సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఇది తెలుసుకున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ ఆ గ్రామానికి వెళ్లి, పార్వతమ్మ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

బిల్డింగ్ సొసైటీ అభివృద్ధికి కృషి


కుప్పం బిల్డింగ్ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ అబ్బాస్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్సీ భరత్

కుప్పం: 77 ఏళ్ల చరిత్ర కలిగిన కుప్పం బిల్డింగ్ కో-ఆపరేటివ్ సొసైటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ భరత్ అన్నారు. సోమవారం కమిటీ చైర్మన్‌గా అబ్బాస్, సభ్యులుగా మూర్తి, సునీల్ ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ మాట్లాడారు. 20 ఏళ్లుగా బిల్డింగ్ కో-ఆపరేటివ్ సొసైటీ కమిటీని ఏ ప్రభుత్వమూ నియమించలేదని, ఇన్నేళ్లు ఇన్‌చార్జ్‌లు కొనసాగారని, ప్రత్యేక జీఓతో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కమిటీని నియమించిందన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని చైర్మన్‌కు సూచించారు. చైర్మన్ మాట్లాడుతూ, తమపై సీఎం జగన్‌మోహన్ రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్సీ ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తామని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, ఏఎంసీ వైస్ చైర్మన్ విద్యాసాగర్, డిప్యూటీ చైర్మన్ సెంథిల్ కుమార్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సంఘమిత్ర కుటుంబానికి చేయూత


ఆర్థిక సాయం చేస్తున్న ఏపీఎం తదితరులు

చౌడేపల్లె: కాశికి సంఘమిత్ర సుబ్రమణ్యం కుటుంబానికి అండగా ఉంటామని ఏపీఎం నర్సోత్తమరెడ్డి తెలిపారు. సోమవారం సీసీలు, సంఘమిత్రులు కలిసి ఆ కుటుంబానికి రూ.63 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఇటీవల సుబ్రమణ్యం గుండెపోటుతో మృతిచెందడం విదితమే. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో సీసీలు నూర్ అహమ్మద్, వెంకటపతి, మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

జింక కొమ్ముల స్వాధీనంపై కేసు నమోదెన్నడో..?

పలమనేరు: పట్టణ సమీపంలోని నీక్కపల్లెలో సద్దాం అనే వ్యక్తి ఇంట్లో గత నెల 28న జింకకొమ్ములు, వన్యప్రాణులకు వేటాడే మారణాయుధాలను స్థానిక అటవీశాఖ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. ఇన్ని రోజులు గడుస్తున్నా నిందితునిపై అటవీశాఖ కేసు నమోదు చేయకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. రెడ్ హ్యాండెడ్‌గా జింక, దుప్పి కొమ్ములు లభించినా చర్యలు తీసుకోకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అడవిలో వేటగాళ్ల నుంచి కిలో దుప్పి మాంసం స్వాధీనం చేసుకుంటే నానా హంగామా చేసి, వన్యప్రాణుల చట్టం కింద కేసు నమోదు చేసే అటవీశాఖ అధికారులు ఈ వ్యవహారంలో నిమ్మకు నీరెత్తినట్టు ఉండడం గమనార్హం! దీనిపై స్థానిక ఎఫ్‌ఆర్వో శివన్నను వివరణ కోరగా.. లోతుగా విచారణ చేస్తున్నామని, త్వరలోనే కేసు నమోదు చేస్తామని ముక్తసరిగా చెప్పారు.

ఉత్తమ టీచర్లుగా ఇద్దరి ఎంపిక


అష్రఫ్


తులసీరాం పిళ్లై

పులిచెర్ల(కల్లూరు): జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా పులిచెర్ల మండలానికి చెందిన అష్రఫ్, తులసీరాం పిళ్లై ఎంపికయ్యారు. మండలంలోని కావేటిగారిపల్లెలో అష్రఫ్, కల్లూరు ఇందిరానగర్ పాఠశాలలో తులసీరాం పిళ్లై పనిచేస్తున్నారు. జిల్లా ఉత్తమ టీచర్లుగా వీరిని ఎంపిక చేసింది. వీరి ఎంపికపై పలువురు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

వసతుల కల్పనకు చర్యలు


కాలనీలో పరిశీలిస్తున్న నాయకులు, అధికారులు

సదుం: స్థానిక వీఆర్ఆర్ కాలనీలో నివసిస్తున్న 15 ఎస్టీ కుటుంబాలకు సంబంధించి వసతులు కల్పనకు అన్ని చర్యలు తీసుకుంటామని జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప తెలిపారు. ఆ ప్రాంతాన్ని అధికారులతో కలసి సోమవారం వారు పరిశీలించారు. సీసీ రోడ్ల నిర్మాణం, తాగునీటి సరఫరాను పది రోజుల్లో యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం యాప్ పథకం ఉపవత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వరప్రసాద్, తహసీల్దార్ చంద్రశేఖర్, నాయకులు పుల్లరాజు, ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో సత్తా చాటారు



కరాటే పోటీల్లో చాంపియన్‌షిప్ కప్పుతో అన్నదమ్ములు సతీష్‌రెడ్డి, ఉమేష్ రెడ్డి

పలమనేరు: గంగవరం మండలం కలగటూరుకు చెందిన అన్నదమ్ములు సతీష్‌రెడ్డి, ఉమేష్‌రెడ్డి ఇటీవల కర్నూలులో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో సత్తా చాటి ఓవరాల్ చాంపియన్‌షిప్ కైవసం చేసుకున్నారు. పట్టణంలోని ఓ ప్రైవేటు స్కూల్‌లో 5, 6వ తరగతులు చదువుతున్న వీరు కరాటేలో ప్రతిభ చాటి బంగారు పతకాలు పొందారు. ఇటీవల కర్నూల్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో మంచి ప్రతిభను కనబరిచి బంగారు పతకాలను సాధించారు. వీరిని స్కూలు యాజమాన్యంతోపాటు స్థానికులు అభినందించారు.

నేడు నూతన పెన్షన్లు పంపిణీ

పుంగనూరు: మండలానికి నూతనంగా మంజూరైన 204 పెన్షన్లను మంగళవారం పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీఓ అక్కిసాని భాస్కర్‌రెడ్డి తెలిపారు. సచివాలయాల ద్వారా దరఖాస్తులు చేసుకున్న అర్హులైన పేదలందరికీ పెన్షన్లు మంజూరయ్యాయని చెప్పారు.

సీసీ రోడ్ల పనుల పరిశీలన


గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎంపీపీ యువరాజు

వి.కోట: మండలంలోని కృష్ణాపురం పంచాయతీ సచివాలయ పరిధిలో జీజీఎంపీ నిధులతో వేస్తున్న సీసీ రోడ్లను ఎంపీపీ యువరాజు సోమవారం పరిశీలించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తోందన్నారు. టీడీపీ పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు. సీసీరోడ్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ అధికారులు, సర్పంచ్ రమేష్, నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు జిల్లాస్థాయి అవార్డులు


కృష్ణారెడ్డి


గుణశేఖర్


హిమబిందు


ఉమాదేవి


భారతి


నాగరాజ

యాదమరి: మండలంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు నలుగురికి జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు వరించాయి. మండలంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి(యాదమరి), షబ్బీర్ బాషా(వరిగపల్లె), ప్రాథమిక పాఠశాలలో హిమబిందు(వరిగపల్లె ప్రైమరీ), గుణశేఖర్(పాచిగుంట) జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడంతో మండలంలోని పలువురు ఉపాధ్యాయులు వారికి అభినందనలు తెలిపారు.

బంగారుపాళెంలో..

బంగారుపాళెం: మండలంలోని మంగళపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు ఉపాధ్యాయులను జిల్లాస్థాయి ఉత్తమ టీచర్లుగా ఎంపికైనట్టు ఎంఈఓ నాగేశ్వర్‌రావు తెలిపారు. పాఠశాలలో పనిచేస్తున్న ఇంగ్లిష్ టీచర్ రమాదేవి, హిందీ టీచర్ భారతి జిల్లాస్థాయిలో ఉత్తమ అవార్డుకు ఎంపికైనట్టు తెలిపారు. మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో వీరు అవార్డులు అందుకోనున్నట్టు ఎంఈఓ చెప్పారు.

జిల్లా అవార్డుకు నాగరాజ

పూతలపట్టు: మండలంలోని వసంతాపురం ప్రాథమిక పాఠశాలలో ఎస్‌జీటీగా పనిచేస్తున్న ఎన్. నాగరాజ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. మంగళవారం జిల్లా విద్యాశాఖాధికారి చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నారు. 2010వ సంవత్సరం బైటపల్లె పంచాయతీలో ఇద్దరు విద్యార్థులు ఉన్న పాఠశాలలో సంవత్సరం లోపే 16 మంది విద్యార్థులను చేర్పించారు. ఈయన విద్యార్థులకు తన సొంత డబ్బులతో విద్యాసామగ్రి, తల్లిదండ్రులు లేని పిల్లలను చదివించడంలో ముందుంటారు.

'అమ్మకు వందనం' పేరిట ప్రత్యేక గది

పలమనేరు: పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో 'అమ్మకు వందనం' పేరిట స్థానిక వాసవి క్లబ్ ఆఫ్ వనిత నిర్వాహకులు సోమవారం రూ.30 వేలతో బాలింతల సౌకర్యార్థం ప్రత్యేక గదిని ఏర్పాటు చేశారు. బాలింతలు తమ పిల్లలకు పాలిచ్చేందుకు వీలుగా సౌకర్యాలు కల్పించారు. ఇక్కడి ఆస్పత్రిలో పిల్లలకు పాలు పట్టించడానికి తల్లులు పడుతున్న ఇబ్బందుల నేపథ్యంలో సోమవారం ఈ గదిని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు దీపిక, కవిత తెలిపారు. అలాగే, ఆస్పత్రికి వచ్చే బాలింతలకు నెలకు పౌష్టికాహారం, రూ.200 నగదును ఇవ్వనున్నట్టు చెప్పారు. దాతలను ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి, వైద్యులు మమతారాణి, యుగంధర్, శారద అభినందించారు.

గురువులకు ఆటల పోటీలు

పలమనేరు: ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని మండలంలోని ఉపాధ్యాయులకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సోమవారం ఆటల పోటీలను నిర్వహించారు. కబడ్డీ, త్రోబాల్, వాలీబాల్, పరుగుపందెం తదితర పోటీల్లో వారు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు మంగళవారం నిర్వహించే కార్యక్రమంలో బహుమతులను ప్రదానం చేయనున్నట్టు ఎంఈఓలు లీలారాణి, బాలసుందరం తెలిపారు.


షార్ట్‌పుట్ విసురుతున్న టీచర్


త్రోబాల్ ఆడుతున్న ఉపాధ్యాయినులు

నేడు వాహనాల వేలం

పలమనేరు: వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను మంగళవారం ఉదయం పోలీస్‌స్టేషన్‌లో బహిరంగ వేలం వేయనున్నట్టు సీఐ చంద్రశేఖర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. రెండు కార్లు, మూడు బైక్‌లను వేలం వేస్తామని, ఆసక్తిగల వారు వేలంలో పాల్గొనవచ్చన్నారు.

సబ్సిడీ ఉలవలు పంపిణీ


ఉలవలు పంపిణీ చేస్తున్న తమ్మిరెడ్డి తదితరులు

పెద్దపంజాణి: వేరుశనగకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా చేసిన ఉలవలను వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి రైతులకు పంపిణీ చేశారు. సోమవారం రాజుపల్లె రైతు భరోసా కేంద్రంలో 36 మందికి 48 బ్యాగులు, ఒక్కొక్కటి రూ.216కు అందజేశారు. ఆయన మాట్లాడుతూ, రైతులందరూ ఉలవలు సాగు చేసి ఈ-క్రాప్‌లో నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు శంకర్ రెడ్డి, క్రిష్ణప్ప, సురేంద్రరెడ్డి, సెరికల్చర్ అసిస్టెంట్ బాలాజీ పాల్గొన్నారు.

పోషకాహారంతోనే ఆరోగ్యం


పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్న హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రమ్మ

బైరెడ్డిపల్లె: పోషకాహారం తీసుకోవడం వలన ఆరోగ్యవంతంగా ఉంటారని హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రమ్మ అన్నారు. బైరెడ్డిపల్లెలో మంగళవారం పోషకాహార ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ, సీజన్‌లో లభించే ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు తినాలన్నారు. దీంతో వ్యాధి నిరోధక శక్తి పెరిగి రోగాల బారిన పడకుండా ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇచ్చి వైద్యాధికారులను సంప్రదిస్తూ ఉండాలన్నారు. కార్యక్రమంలో సంఘమిత్ర లీడర్లు, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

బదిలీ టీచర్లకు సన్మానం


బదిలీ అయిన టీచర్లను సత్కరించిన సహచర ఉపాధ్యాయులు

గంగవరం: మండలంలోని గొల్లైరవొడ్డి జెడ్పీ హైస్కూల్‌లో పని చేసి ఇతర పాఠశాలలకు బదిలీ అయిన ఉపాధ్యాయులకు సోమవారం వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంఈఓ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడారు. ఇక్కడ హెచ్ఎంగా పనిచేస్తూ గంగవరం ఎంఈఓ-2గా ఉద్యోగోన్నతి పొందిన శ్రీనివాసులుని అభినందించారు. అంకితభావంతో విధులు నిర్వర్తించి, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు ఇతర పాఠశాల్లోనూ అదే తీరులో పనిచేసి మన్ననలు పొందాలన్నారు. బదిలీ అయిన ఉపాధ్యాయులు దేవకుమార్, రామయ్య, సోమశేఖర్, సుబ్రమణ్యం, గాందీలను సత్కరించారు. హెచ్ఎం దినేష్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.